సాక్షి అనకాపల్లి

శనివారం । 14 । జనవరి । 2023



నోరూరించే కుందెల బెల్లం

ప్రజల అభిరుచి, మార్కెట్ అవసరాలను గుర్తించిన కౌలురైతు గరగ వీరన్న II లో సరికొత్తగా బెల్లాన్ని తయారు చేస్తున్నాడు.



భోగి సందడి ప్రారంభం

అనకాపల్లి: సంక్రాంతి సంబరాలు భోగీ మంటలతో ప్రారంభమవుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచే పిల్లలు, యువకుల సందడి మొదలైంది.

వాతావరణం

అనకాపల్లిటౌన్ : రాగల అయిదు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుందని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంబీజీఎస్ కుమారి తెలిపారు. ఉష్ణోగ్రతలు 30.5 నుంచి 30.6 డిగ్రీలు, తేమశాతం 85 నుంచి 86, గాలి గంటకు 4 కిలోమీటర్ల వేగంతో వీస్తుందన్నారు.

జాతరల జోరు..
పల్లెల్లో హుషారు



నోరూరించే పంచదార చిలుకలు

- సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో తీర్థాల సందడి
- స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద నేడు శ్రీకారం
- నేటికీ చెక్కు చెదరని సంస్కృతీ సంప్రదాయాలు

చోడవరం: సంవత్సరమంతా ఎండనక, **వాననక కాయకష్టం** చేసి అలసిపోయే గ్రామీణ ప్రజలకు **సంక్రాంతి పండగతో** ఆరంభమయ్యే తీర్థమహోత్సవాలు **పెద్ద ఆటవిడుపు. పట్టణ** ప్రాంతాల వారికి పార్కులు, బీచ్‌లు, **ఇతర వినోద విహార** ప్రాంతాలు అందుబాటులో ఉంటాయి. **పల్లెల్లో ఇటువంటి** విహార కేంద్రాలు ఉండవు కనుక ఏడాదికి ఒకసారి వచ్చే సంక్రాంతి తీర్థాలంటే గ్రామీణ ప్రజలకు ఎంతో ఇష్టం. చిన్నా పెద్దా అందరూ తమ గ్రామాలలో జరిగే తీర్థాలకే కాకుండా సమీప ప్రాంతాల్లో నిర్వహించే జాతరలకు సైతం వెళ్లి సంబరపడతారు. ఆలయాలు, గ్రామదేవతల గుళ్ల వద్ద, పెద్దలుగా పూజించే దివంగత తల్లిదండ్రులు, తాత బామ్మలు, జాతీయ నాయకులు, అభిమాన నేతల విగ్రహాల వద్ద ఈ తీర్థాలు నిర్వహిస్తారు. ప్రతి ఏటా భోగి పండగ నుంచి గ్రామాల్లో తీర్థాలు ప్రారంభమవుతాయి. ఆదిదేవుడైన చోడవరం శ్రీ స్వయంభూ విఘ్నేశ్వరుడి ఆలయం వద్ద జరిగే తీర్థం నుంచి చోడవరం, మాడుగుల పరిసరాలతోపాటు జిల్లా అంతటా మొదలవుతాయి. కాణిపాకం వినాయకుని తర్వాత అంతటి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న చోడవరం శ్రీ స్వయంభూ విఘ్నేశ్వరుడి ఆలయం వద్ద భోగి రోజైన శనివారం మొదటి తీర్థం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. సుమారు 40 రోజులకు పైబడి రోజుకు రెండు, మూడు గ్రామాల్లో అన్ని చోట్ల జాతరలు నిర్వహిస్తారు. చోడవరం, వడ్డాది, రావికమతం, కొత్తకోట, రోలుగుంట, మాడుగుల, దేవరాపల్లి, కె.కోటపాడు, చొడువాడ, కశింకోట, యలమంచిలి, నక్కపల్లి, రాంబిల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట, అచ్యుతాపురం, తుమ్మపాల, సబ్బవరంతోపాటు అనేక పెద్ద గ్రామాల్లో ప్రముఖ దేవాలయాల వద్ద, తోడపెద్దులను కొలిచే చోట, దివంగతులైన కొందరు గ్రామపెద్దలను స్మరించే చోట తీర్థాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

మధుర జ్ఞాపకం

ఈ తీర్థాల్లో అనేక ప్రత్యేకతలు కనువిందు చేస్తాయి. గిర్రున తిప్పే రంగులరాట్నాలు, నోరూరించే పంచదార చిలుకలు, గ్రామీణులకే అందుబాటులో ఉండే నెయ్యి చెక్కీలు, ఖర్జూరం దుకాణాలతోపాటు పండగ వాతావరణాన్ని తీసుకువచ్చే రంగురంగుల బెలూన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఆయా గ్రామాలలో నిర్వహించే ఎడ్ల బళ్లు, గుర్రం పందేలు చిన్నాపెద్దా అందరికీ హుషారు కలిగిస్తాయి. ఈ



గిర్రున తిప్పే రంగుల రాట్నాలు

తీర్థమహోత్సవాలకు పిల్లలను తీసుకునివెళ్లి వారికి బెలూన్లు, రకరకాల బొమ్మలు, తినుబండారాలను కొనిచ్చే జ్ఞాపకం ప్రతి ఒక్కరికీ తమ బాల్యాన్ని గుర్తుకు తెస్తుంది. బంధుమిత్రులను ఆహ్వానించి విందు వినోదాలతో అతిథి మర్యాదలు చేయడంతో గ్రామమంతా సందడి నెలకొంటుంది. మందుబాబుల విందులు తోడవ్వడంతో తీర్థాల్లో ఉండే హడావిడి అంతా ఇంతా కాదు. గ్రామాలు వదిలి బతుకు తెరువు కోసం, ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లిన వారు



పండగ కళ తెచ్చే రంగుల బెలూన్లు

కూడా తమ గ్రామాల్లో జరిగే తీర్థాలకు విధిగా హాజరై ఎంతో ఆనందంతో గడుపుతారు. ఈ తీర్థాల జోరు గ్రామీణులలో హుషారు నింపి కొత్త ఉత్సాహంతో తిరిగి పనిపాట్లలో పాల్గొనేలా చేస్తాయి. ప్రపంచంలో ఎంతటి సాంకేతిక పరిజ్ఞానం చోటుచేసుకున్నా ఈ తీర్థమహోత్సవాలు నేటికీ తెలుగువారి గ్రామీణ సంస్కృతిని విడువకుండా పూర్వీకుల సంప్రదాయాల ప్రకారం కొనసాగడం పల్లె ప్రజల ఆత్మీయతకు నిదర్శనంగా ఉన్నాయి.

సిరి సంపదలతో
సుభిక్షంగా ఉండాలి

- డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు



ఎ.కొత్తపల్లి హైస్కూల్లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

దేవరాపల్లి: హిందూ పండగల్లో అత్యంత ముఖ్యమైన మకర సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆకాంక్షించారు. భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సిరి సంపదలను అందించి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఎ.కొత్తపల్లి జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం జరిగిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులతో కలిసి ఆయన భోగి మంట వేశారు. చెరుకు గడలు, గొబ్బెమ్మలు, రంగవల్లికలతో ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు. విద్యార్థులతోపాటు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలతోపాటు మాడుగుల నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రాకుల గంగాభవానీ, ఉప సర్పంచ్ పండూరు సరువునాయుడు, ఎంపీడీవో సిహెచ్.సుబ్బలక్ష్మి, ఎంఈవో సిహెచ్.రవీంద్రబాబు, స్థానిక హెచ్ఎం ఎస్.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పల్లెకు పోదాం చలో చలో



స్వగ్రామాలకు చేరుకుంటున్న వలస కూలీలు

- సొంతూళ్లకు తరలివస్తున్న వలస జనం
- గ్రామాల్లో సంక్రాంతి సందడి

చోడవరం: ఉపాధి కోసం ఏడాదంతా ఎక్కడైనా ఉండనీ సంక్రాంతికి మాత్రం సొంతూరికి రావలసిందే. అందుకే పండక్కి పట్నాలన్నీ ఖాళీ అయిపోతాయి. పల్లెలు కళకళలాడతాయి. ఇప్పటికే పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులంతా తమ గ్రామాలకు వచ్చేశారు. వివిధ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లిన కూలీలు కుటుంబాలతో సొంతూళ్లకు వచ్చేస్తున్నారు.

చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడు, మాడుగుల మండలాల నుంచి ఏటా వందలాది మంది కూలీలు తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు కూలి పనుల కోసం వెళతారు. నెలల తరబడి అక్కడే ఉంటారు. మరి కొందరు చెన్నై, కోల్‌కత్తా, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలకు రోజువారీ కూలి పనులకు వలస వెళతారు. వీరంతా పిల్లలను, వృద్ధులను ఇక్కడ వదిలేసి ఏడాదంతా అక్కడ పనులు చేసి డబ్బులు సమకూర్చుకొని సంక్రాంతి పండగ నాటికి తమ సొంత ఊళ్లకు చేరుతారు. వీరి రాకతో రైల్వే స్టేషన్లు, బస్టాండులు రద్దీగా కనిపిస్తున్నాయి. పెద్ద పెద్ద లగేజీలతో ప్రయాణికులు దిగుతున్నారు.

గ్రామాల్లో పండగ శోభ

పెద్ద పండక్కి తమ కుటుంబంలో పెద్దలకు కొత్త దుస్తులు పెట్టడం, తోడపెద్దులకు పూజలు చేయడం తెలుగు సంప్రదాయం. వలసలతో నిశ్శబ్దంగా ఉండే ఉప్పరగూడెంలాంటి గ్రామాలతోపాటు అన్ని పల్లెల్లో ఇప్పుడు పండగ శోభ చోటుచేసుకుంది. వస్త్ర వ్యాపారులు వేసుకొచ్చే సైకిళ్లే అక్కడ షాపింగ్ మాల్స్. చిన్నా పెద్దా అంతా పెద్ద పండగ రోజు కొత్త బట్టలు వేసుకోవడం ఆనవాయితీ. చిరు బట్టల వ్యాపారుల ఎక్కడికి వెళితే అక్కడ సందడి నెలకొంటోంది.



కొత్త బట్టల కొనుగోళ్లతో పల్లె జనం బిజీ

న్యూస్‌రీల్

నేడు ఉపమాకలో గోదా కల్యాణం



నక్కపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఉపమాకలో స్వామివారి పుష్ప తోటలో శనివారం గోదా రంగనాథుల కల్యాణం నేత్రపర్వంగా జరగనుంది. శ్రీరంగనాథుడ్ని వివాహం చేసుకోవడం కోసం గోదాదేవి నెలరోజులపాటు చేపట్టిన ధనుర్మాస వ్రతం భోగీతో పూర్తి కావడంతో గోదా కల్యాణం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఉపమాక ఆలయంలో నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి తిరువీధి సేవ నిర్వహించారు. ఉదయం గరుడాద్రి పర్వతంపై కల్కి అవతారంలో స్వయం వ్యక్తమై ఉన్న మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులు, గోదాదేవి, వేణుగోపాల స్వామి సన్నిధిలో నిత్యార్చనలు, నీరాజన మంత్రపుష్పాలు, విశేష హోమాలు నిర్వహించారు. బాలభోగనివేదన, రాజభోగ నివేదన కార్యక్రమాలు పూర్తిచేసి, తదుపరి ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని పెద్ద పల్లకిలోను, గోదాదేవిని చిన్న పల్లకిలో ఉంచి తిరువీధి సేవలు నిర్వహించారు. అనంతరం తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు వరప్రసాద్, అర్చక స్వాములు కష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు, టీటీడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూద స్థావరాలపై దాడులు

- 12 కేసులు నమోదు
- 4 పందెం కోళ్లు, 33 మంది అరెస్ట్

అనకాపల్లి టౌన్: సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడిపందాలు, జూద కార్యకలాపాలపై నిఘా పెంచామని ఎస్పీ గౌతమిసాలి శుక్రవారం పేర్కొన్నారు. ఇంతవరకు కోడి పందెం స్థావరాలపై తమ సిబ్బంది దాడులు నిర్వహించి 12 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 4 పందెంకోళ్లు, 33 మందిని అరెస్ట్ చేసి రూ.30 వేలు స్వాధీనపరుచుకున్నట్లు పేర్కొన్నారు. 66 లీటర్ల బెల్లం పులుపుతోపాటు 22 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశామని తెలిపారు. అక్రమంగా తరలిపోతున్న 324 మద్యం బాటిళ్లు, 10 కేజీల గంజాయిని స్వాధీనపరుచుకున్నామన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం

- క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

ఎస్.రాయవరం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ పి.రవి పట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మండలంలోని దార్లపూడి, పెదగుమ్ములూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ముందుగా దార్లపూడి సచివాలయానికి విచ్చేసిన కలెక్టర్ సిబ్బంది పని తీరును తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం జగనన్న కాలనీ లేఅవుట్‌ను సందర్శించారు. కాలనీల నిర్మాణాలు బాగానే ఉన్నాయని, మిగిలిన ఇళ్లు ఎప్పుడు నిర్మిస్తారని గృహనిర్మాణ, మండల పరిషత్ అధికారులను ప్రశ్నించారు. ఫిబ్రవరి, మార్చి నెలలో మరిన్ని నిర్మాణాలు ప్రారంభించనున్నట్టు చెప్పారు. నిర్మాణాలకి అవసరమైన నీరు, విద్యుత్ సౌకర్యాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం పెదగుమ్ములూరు చేరుకున్న కలెక్టర్ సచివాలయ భవనాన్ని పరిశీలించారు. అన్ని హంగులు ఉన్న భవనంలో ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.



దార్లపూడి జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణం: ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట నియోజకవర్గంలో సొంత ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకునేవారు సుమారు 10 వేల మంది ఉన్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కలెక్టర్‌కు తెలిపారు. పెదగుమ్ములూరు జగనన్న లేఅవుట్ల పరిశీలనలో ఉన్న కలెక్టర్‌ను ఎమ్మెల్యే కలిశారు. ఇప్పటికే లబ్ధిదారుల వివరాలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు. ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల మండల అధికారులతో సమీక్ష నిర్వహించి ఇంటి స్థలం ఉండి, ఇళ్లు కట్టుకునే వారి వివరాలు ఇవ్వాలని గృహ నిర్మాణశాఖ డీఈ పి.విజయుడిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, వ్యవసాయాధికారి సౌజన్య, మండల ఇంజనీర్ దుర్గాశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్, గృహ నిర్మాణశాఖాధికారి ప్రతాప్, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, యేజర్ల సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'కొణతాల రామలింగస్వామి'
అవార్డుల ప్రదానం

అనకాపల్లి టౌన్: దివంగత వ్యవసాయ శాస్త్రవేత డాక్టర్ కొణతాల రామలింగస్వామి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లక్ష్మీపార్వతి నెలకొల్పిన మెమోరియల్ ట్రస్టు తరఫున అవార్డులు ప్రదానం చేయడానికి ఆరుగురిని ఎంపిక చేశారు. వారికి శనివారం పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. కొణతాల రామలింగస్వామి మెమోరియల్ ట్రస్టును ఆయన భార్య 2021 ఆగస్టు 18న ఏర్పాటు చేశారు. భర్త ఆశయసాధనకు తమ వంతు కృషి చేస్తున్నారు. తన భర్త ద్వారా వస్తున్న పింఛన్ సొమ్ముతో మూడేళ్లుగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆరుగురికి అవార్డులు అందిస్తున్నారు.

ఈ ఏడాది అవార్డు గ్రహీతలు

- హైదరాబాద్‌లోని జీజీ చారిటీ ఆసుపత్రిలో ఒక్క రూపాయికే ఖరీదైన వైద్యం, కడుపునిండా భోజనం అందిస్తున్న దార సీతసత్య గంగాధర గుప్తా
- రైలు ప్రయాణంలో పురిటి నొప్పులతో సతమతమవుతున్న గర్భిణికి మార్గం మధ్యలోనే సుఖ ప్రసవం చేసిన గీతం మెడికల్ కాలేజీ విద్యార్థి కేసరి స్వాతిరెడ్డి
- తీవ్ర అనారోగ్యంతో పేదరికంతో బాధ పడుతున్న కుటుంబానికి సోషల్ మీడియా ద్వారా, స్నేహితుల ద్వారా రూ.11 లక్షల 23 వేలు అందజేసిన లాలం ఏసుబాబు
- గుప్తదానాలు చేస్తూ, ఎందరో నిరుపేద విద్యార్థులకు చదువు చెప్పిస్తున్న కశింకోట ఎస్ఐ జక్కుల నాగేశ్వరరావు
- ఉత్తమ బోధనతోపాటు పాఠశాలల అభివృద్ధి, క్షీరవాహిని ద్వారా పోషక ఆహారం పంపిణీ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యర్రా చక్రవర్తి
- 18 వినూత్న ప్రయోగాలకు మేధో హక్కులను పొంది ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్న అనకాపల్లి గాంధీనగరానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి రేజేటి శ్రీరామ్ స్వరూప్

సంక్రాంతి సంతోషం నింపాలి



భోగి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్సీ కల్యాణి, పంచకర్ల తదితరులు

- మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సంబరాలు

మహారాణిపేట (విశాఖ దక్షిణ): మకర సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో వెలుగును, సంతోషాన్ని నింపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆకాంక్షించారు. శుక్రవారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన సంక్రాంతి వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలాన్ని మకర సంక్రాంతి అంటారని, ఈ సమయానికి రైతుల చేతికి పంటలు అంది సుభిక్షంగా ఉంటారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి రైతుల పండుగ, రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చింతలపూడి వెంకటరామయ్య, రొంగలి జగన్నాథం, చొక్కకుల వెంకటరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పల్లా చినతల్లి, మాధవి వర్మ, పార్టీ కార్యాలయం ఇన్‌చార్జి రవిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గులు తీర్చిదిద్ది, భోగి మంటలు వేసి పార్టీ మహిళా కర్యకర్తలు సంక్రాంతి పాటలు పాడారు.

భర్త వేధింపులకు భార్య బలి

- యలమంచిలిలో ఉరి వేసుకుని సంతోషి బలవన్మరణం
- సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ
- భర్త జగదీశ్వరరావు రిమాండ్‌కు తరలింపు

యలమంచిలి: జీవితాంతం తోడు నీడగా ఉంటాడనుకున్న భర్త వేధింపులకు గురి చేయడంతో వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన యలమంచిలి పట్టణం రంగావారి వీధిలో చోటు చేసుకుంది. భర్త నుంచి శారీరక, మానసిక హింసతోపాటు వరకట్న వేధింపులు అధికమవడంతో బెండు సంతోషి (30) గురువారం రాత్రి బెడ్‌రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త, అత్తింటి వేధింపులే సంతోషి మరణానికి కారణమంటూ మృతురాలి సోదరుడు బెండు నవీన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పండగ పూట విషాదం నింపిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు అందించిన వివరాలు.. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం సరియపల్లి గ్రామానికి చెందిన బెండు సంతోషిని, అదే మండలంలోని ఉమ్మిలాడ గ్రామానికి చెందిన ఉంకిలి జగదీశ్వరావు 2017లో వివాహం చేసుకున్నాడు. వీరికి రెండున్నరేళ్ల వయసున్న పాప విహన, 9 నెలల బాబు జశ్విన్ ఉన్నారు. వివాహ సమయంలో కట్నంగా రూ.5 లక్షలు తీసుకున్నాడు.



మృతురాలు సంతోషి (ఇన్‌సెట్) సంతోషి (ఫైల్)

పెళ్లైన ఐదేళ్ల నుంచి విశాఖలోని నక్కపల్లి మండలంలో ఉన్న హెటిరో పరిశ్రమలో పనిచేస్తున్నాడు. యలమంచిలి పట్టణంలో రంగావారి వీధిలో గత కొంత కాలంగా అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు.

సంతోషికి వివాహం జరిగిన నాటి నుంచి కట్నం తక్కువ తెచ్చావంటూ.. అత్త ఉంకిలి అనసూయమ్మ, పెద్ద ఆడపడుచు పిలక విజయలక్ష్మి, భర్త జగదీశ్వరరావు వేధించేవారు. జగదీశ్వరరావు తన సోదరి విజయలక్ష్మి కూతుర్ని వివాహం చేసుకునేందుకు తనను తరచూ శారీరకంగా, మానసికంగా హింసించేవారని సంతోషి తన తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పేది. కట్నం విషయమై గురువారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో గొడవ పడి, బెల్ట్, చీపురుతో జగదీశ్వరరావు తనను కొట్టాడని సంతోషి తన మేనమామ వీరయ్యకు ఫోన్లో చెప్పగా ఆయన వారిద్దరికీ నచ్చజెప్పారు. రాత్రి 7 గంటలకు సంతోషి తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు వీరయ్యకు జగదీశ్వరావు ఫోన్‌లో తెలిపాడు.



ఘటనా స్థలంలో విచారణ చేపడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

పోలీసుల దర్యాప్తు

పరవాడ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ షేక్ గఫూర్, ఎస్సై పాపినాయుడు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఐపీసీ 304 బీ, 498 ఏ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. తహసీల్దారు రాణీ అమ్మాజీ కుటుంబ సభ్యులతో మాట్లాడి వాంగ్మూలం తీసుకున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త జగదీశ్వరావును రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

BFO 2023 BEST FESTIVAL OFFERS సాక్షి

నోరూరించే కుందెల బెల్లం

కె.కోటపాడు: ప్రజల అభిరుచి, మార్కెట్ అవసరాలను గుర్తించిన కౌలురైతు గరగ వీరన్న సరికొత్తగా బెల్లాన్ని తయారు చేస్తున్నాడు. ఇతర రైతులకు భిన్నంగా కుందెల రూపంలో బెల్లం తయారీ చేసి



బెల్లం తయారీ చేస్తున్న రైతు (ఇన్‌సెట్) బెల్లం దిమ్మలు

- సంక్రాంతి పండగ పర్వదినాల్లో మంచి డిమాండ్
- ఎ.కోడూరులో తయారీ చేస్తున్న కౌలురైతు

కిలోలుగా విక్రయిస్తూ లాభాలు ఆర్జిస్తున్నాడు. కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో నాణ్యమైన బెల్లాన్ని తయారీ చేస్తున్నాడు. పండగ, పర్వదిన సమయాల్లో సంప్రదాయ పిండి వంటలకు ఈ బెల్లాన్ని వినియోగించడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు.

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురానికి చెందిన ఆయన ఇక్కడ 16 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని చెరకు పంట పండిస్తున్నాడు. ఈ చెరకు నుంచి సేకరించిన రసాన్ని మరగబెట్టి కుందెల బెల్లంగా తయారీ చేస్తున్నాడు. బంగారు వర్ణం కలిగిన ఈ బెల్లం ఇట్టే నోరూరిస్తోంది. దాంతో కొనుగోలుదారులు అతడి వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కిలో రూ.45లకే విక్రయిస్తున్నాడు. కుందెల బెల్లాన్ని తయారీ చేస్తున్న వీరన్న ఇతర రైతుల నుంచి టన్ను రూ.2500 వరకు కొనుగోలు చేసి తయారీ చేస్తున్నాడు. ఈ బెల్లం తయారీలో పెద్దగా రసాయనాలు వాడటం లేదు. ఇక్కడ తయారైన కుందెల బెల్లాన్ని గాజువాక, విశాఖపట్నం, కొత్తవలస ప్రాంతాల్లో దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. కుందెల బెల్లం తయారీకి ఎనిమిది మంది కూలీలకు రోజూ ఉపాధి చూపుతున్నాడు.

నాణ్యతగా బెల్లం తయారీ



కుందెల రూపంలో బెల్లం తయారీ శ్రమతో కూడుకున్నది. అయినప్పటికీ మార్కెట్లో ఈ రకం బెల్లం కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. వారికి తక్కువ ధరకే అమ్మకాలు చేస్తున్నాం. తక్కువ మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నాం.

– గరగ వీరన్న, మాజీ ఎంపీటీసీ, తయారుదారుడు

కొనుగోలుకు ఆసక్తి



ఎ.కోడూరులో తయారీ చేస్తున్న కుందెల బెల్లాన్ని కొనుగోలు చేసేందుకు సమీప మండలాల నుంచి ఎక్కువ మంది వస్తున్నారు. రుచిలో నాణ్యతతో పాటు బంగారు వర్ణంలో బెల్లం ఉండడంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు.

– ఆరిపాక రాము, స్థానికుడు, ఎ.కోడూరు

అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సుడిగాలి పర్యటన

రావికమతం: మండలంలో శుక్రవారం అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. టి.అర్జాపురం, చీమలపాడు పంచాయతీ పరిధిలోని సచివాలయాలను, అంగన్‌వాడీ కేంద్రాలను, జగనన్న లేఅవుట్‌లను పరిశీలించారు. టి.అర్జాపురంలో జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాల జాప్యంపై తహసీల్దార్ మహేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. స్థానికుల నుంచి వచ్చిన అడ్డంకుల వల్ల ఆలస్యమైందని, త్వరలోనే నివృత్తి చేస్తామన్నారు. ఆపై చీమలపాడు సచివాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది సమయానికి వచ్చి పనులు పెండింగ్ లేకుండా చేయాలన్నారు. గ్రామ వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని, అర్హులెవ్వరైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. సంక్రాంతి సందర్భంగా చీమలపాడులో పట్టుపంచె, లుంగీ ధరించిన బాలుడిని ఎత్తుకుని కాసేపు ముచ్చటించారు. ఆమె వెంట ఎంపీడీవో వెంకన్నబాబు, సర్పంచ్‌లు మడగల అర్జున, వంజరి గంగరాజు పాల్గొన్నారు.


టి.అర్జాపురంలో సిబ్బంది నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ధాత్రిరెడ్డి

చోరీ కేసులో పాత నేరస్తుడు అరెస్టు

- దొంగిలించిన సొత్తు స్వాధీనం

కోటవురట్ల: వరుస చోరీలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్తుడిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ నారాయణరావు వివరాల ప్రకారం.. మండలంలోని పాములవాకలో గతేడాది డిసెంబరు 18న కిల్లాడ శ్రీరామ్మూర్తినాయుడు ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు మూడున్నర తులాల బంగారం, 2 తులాల వెండి వస్తువులను ఎత్తుకుపోయారు. అదే నెల 3న నర్సీపట్నం మండలం బలిఘట్టంలో ఓ ఇంట్లో రెండు తులాల బంగారం, వి.మాడుగులలో 5న ఓ ఇంట్లో 75 తులాల వెండి చోరీ చేశారు. పాములవాక ఘటనకు సంబంధించి బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో మండలంలోని రామచంద్రపాలేనికి చెందిన పాత నేరస్తుడు కరక రాజుబాబుపై నిఘా పెట్టారు. చోరీ చేసిన ఆభరణాలను తునిలో విక్రయించేందుకు పాములవాకలో ఆటో ఎక్కుతుండగా పట్టుకున్నారు. అతడిని అరెస్టు చేసి విచారించగా పాములవాక, బలిఘట్టం, వి.మాడుగులలో చోరీలకు పాల్పడినట్టు అంగీకరించాడు. మూడు తులాల బంగారు, రెండు కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు. కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు.


స్వాధీనం చేసుకున్న వెండి, బంగారు ఆభరణాలు, నేరస్తుడితో పోలీసులు

క్రీడలతో మానసికోల్లాసం


విద్యార్థినికి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందిస్తున్న కాశీవిశ్వేశ్వరరావు

అనకాపల్లి టౌన్: విద్యార్థి దశ నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు బుద్ద కాశీవిశ్వేశ్వరరావు తెలిపారు. ఈ నెల 22న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 35వ ఏపీ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. గవరపాలెం చిన హైస్కూల్ ఆవరణలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. ఓటమిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని క్రీడల పట్ల మరింత దృష్టి సారించాలన్నారు. అసోసియేషన్ ఏపీ జిల్లా కోశాధికారి పి.తవిటయ్య, ప్రకాశం, అనంతపురం జిల్లా కార్యదర్శులు శ్రీకాంత్, రంగస్వామి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె.ఎం.నాయుడు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

మాకవరపాలెం: అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని ఎస్‌ఐ రామకృష్ణారావు శుక్రవారం తెలిపారు. మండలంలోని కొండల అగ్రహారం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్టు అందిన సమాచారంతో దాడి చేశామన్నారు. ఈ దాడిలో రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి, కేసు నమోదు చేశామన్నారు.

వడ్డాది వెంకన్న ఆదాయం రూ.74 వేలు

బుచ్చెయ్యపేట: మండలంలోని వడ్డాది వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ. 74,492 వచ్చినట్లు దేవదాయ శాఖ అధికారులు తెలిపారు. ప్రసిద్ధి చెందిన వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు నెల రోజుల్లో ప్రారంభం కానున్నాయి. దీంతో శుక్రవారం అధికారులు తొమ్మిది నెలలకు సంబంధించి హుండీల్లో కానుకల లెక్కించగా, ఈ మొత్తం వచ్చిందన్నారు. గ్రామ పెద్దలు, అర్చకులు పాల్గొన్నారు.

పేకాడుతున్న నలుగురి అరెస్టు

చోడవరం రూరల్: మండలంలోని గౌరీపట్నం గ్రామానికి చెందిన నలుగురు పేకాటరాయుళ్లు పట్టుబడ్డారని ఎస్‌ఐ బి.అప్పలనాయుడు తెలిపారు. సమాచారం మేరకు గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం తమ సిబ్బందితో దాడి చేశామన్నారు. వీరి నుంచి పేకతోపాటు రూ.4,160 స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు.

డీఐజీ సంక్రాంతి శుభాకాంక్షలు



సాక్షి, విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రజలందరికీ విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతిని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇల్లు సిరిసంపదలతో తులతూగాలని, అందరూ ఆనందంగా ఉండాలని పేర్కొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మల్కాపురం(విశాఖ పశ్చిమ): జీవీఎంసీ 61వ వార్డు పరిధిలో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణమని పోలీసులు తెలిపారు. వివరాలివీ.. వార్డు పరిధి జనతాకాలనీలోని అద్దె ఇంట్లో వి.నారాయణరావు(32), అతని భార్య, రెండేళ్ల కుమారుడితో కలిసి నివాసం ఉంటున్నాడు. అతను తోపుడు బండిపై పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యాపారం సరిగ్గా సాగక, వ్యాపారం కోసం తెచ్చిన రుణాలు కట్టలేని తీవ్ర మనస్తాపానికి గురయ్యేవాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో తన గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. అతను బయటకు రాకపోకే సరికి భార్యకు అనుమానం వచ్చి.. కిటికీ నుంచి చూసింది. గదిలో ఫ్యాన్‌కు వేళాడుతున్న భర్తను చూసి షాక్‌కు గురైంది. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని.. వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. సీఐ లూథర్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సింహగిరిపై నేడు సంక్రాంతి సంబరాలు

- రాజగోపురం ఎదురుగా మాడ వీధిలో భోగి మంటకు ఏర్పాట్లు


రాజగోపురం ఎదురుగా భోగి మంటకు ఏర్పాట్లు

సింహాచలం: సింహగిరిపై శనివారం సంక్రాంతి సంబరాలు విశేషంగా నిర్వహించేందుకు వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. హిందూ సనాతన ధర్మాన్ని, సంప్రదాయ తెలుగు సంస్కృతి, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా సింహగిరిపై సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. రాజగోపురం ఎదురుగా ఉన్న మాడ వీధిలో ఉదయం భోగి మంటను వేసేందుకు ఏర్పాట్లు చేశారు. గొబ్బెమ్మలతో ముత్యాల ముగ్గులు, డూడూ బసవన్నల విన్యాసాలు, జగం దేవర, కొమ్మదాసరి, హరిదాసు వేషధారణలు, కపిలగోవు, కపిలగిత్త, ఎడ్లబండి ప్రదర్శనలు ఉంటాయి. గోపూజలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు చిన్నారులకు భోగిపళ్లు పోసే కార్యక్రమం చేపట్టనున్నారు. దేవస్థానం ఈవో వి.త్రినాథరావు ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అధికారులు రాజగోపురం మార్గాన్ని విశేషంగా అలంకరించారు.

మైమరిపించే మత్స్యలోకం


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్


అండర్ వాటర్ టన్నెల్‌ను పరిశీలిస్తున్న చిన్నారులు

- ఎగ్జిబిషన్ ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్

ఏయూక్యాంపస్: పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్ నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బీచ్‌రోడ్డును ఆనుకుని ఉన్న ఏయూ హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న హ్యాండ్‌లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అండర్ వాటర్ టన్నెల్‌లు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఏర్పాటు చేయడంపై నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. మన రాష్ట్రంతో పాటు బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులకు ఇది మంచి అనుభూతినిస్తుందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి అక్వేరియంలో విభిన్న వర్ణాల చేపలను ఆసక్తిగా తిలకించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రూ.40కే అక్వేరియంలో వివిధ రకాల చేపలు, స్టార్‌ఫిష్‌లు చిన్నారులకు అనిర్వచనీయమైన అనుభూతిని పంచుతాయన్నారు.

2, 3 BHK & DUPLEX FLATS FOR SALE @ NEAR MADDILAPALEM RTC DEPOT
DEVI HOMES
NEW YEAR & PONGAL SPECIAL OFFER PRICE Rs. 6,000/-* Per Sft. (NO GST)
FEW FLATS AVAILABLE
PROJECT FEATURES
99 LUXURY APARTMENTS • NO COMMON WALL • CLUB HOUSE • MULTI PURPOSE HALL • INDOOR GAMES • GYM • READY TO OCCUPY
7286877227, 9032342277

VGR CONSTRUCTIONS
సంక్రాంతి
We deal with ALL varieties of SOLAR PRODUCTS
APPROVALS DESIGN PLANNING CONSTRUCTIONS
www.vgrconstructions.in
Office: 2nd Floor, Kommoju Nilayam, Opp. Bank of India, Seethammadhara, VSP.
+91 63563 36666, +91 95866 36666

FLATS FOR SALE
Padma Pujitha's Sree Nilayam
Vuda Phase-2, Kurmannapalem, Gajuwaka.
2BHK-1082 sft 3BHK-1430 sft | East & West Facing | CALL: 98481 32791
PADMA PUJITHA PROPERTIES BUILDERS AND DEVELOPERS

మీ ప్రతి అడుగులో... మీకు తోడుగా...
ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక మోకాళ్ళ మార్పిడిలు చేస్తున్న రోబోటిక్ కీళ్ళ మార్పిడి సెంటర్.
కీళ్ళ మార్పిడికి కేరాఫ్ క్యూ1 హాస్పిటల్
డా॥ రమణ మూర్తి టి
M.S. (Ortho) NIMS, F.R.A.S. (Germany).
చీఫ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్
అపాయింట్‌మెంట్ కోసం 99667 00002 0891-2868686
Q1 Hospitals హెల్త్‌సిటీ, అరిలోవ, విశాఖపట్నం
www.q1hospitals.com

లండన్ సంతాన సాఫల్య కేంద్రం. మాతృత్వానికి చిరునామా
మీ ఆనందాన్ని ఇక రెట్టింపు చేసుకోండి
Gift Voucher ₹50,000/- డిస్కౌంట్ కూపన్.
• ఈ ఆఫర్ ఫిబ్రవరి 28 వరకు మాత్రమే*
• జంటకు ఒక కూపన్ మాత్రమే*
Wishes you all a Very New year & Sankranti
Ph: 81258 41249
www.londonivfvizag.com
కె.జి.హెచ్. డౌన్, మహారాణిపేట, వైజాగ్.
London IVF Giving life to your dream

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ 3 BHK With 2081 Sft East Facing Flat For Sale @ Sector 9 MVP Colony Visakhapatnam. Contact : 94943 32914 [V- 1690]
■ VISTA One Ventures - 992 Sft & 956 Sft - E/W Facing - Pudimadaka Road, Opp - Kites School, Atchutapuram, Very Near by State Bank, Affordable Flats. Cont : 98071 22999 [V-749928]
■ Tagarapuvalasa : Ready to Occupy 1050 Sft. 2BHK Flats Sale. No GST. 33 Lakhs Include Eminities. Peaceful & Healthy Location. RERA Approved. Ph : 98667 46418, 99898 61812 [V- 1693]

HOUSE FOR SALE
■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780424]
■ పెద్దగంటియాడా, 209 చ.గ. క్లీన్ టైటిల్, ఈస్ట్ ఫేసింగ్ హౌస్, ధర 62,000 చ.గ. ఓనర్ : 7013377591. [HA-7991]

SITE FOR SALE
■ Site for sale at Nammivaripeta Jn. Tagarapuvalasa ANITS College Amy's School Between (126 Square Yards). Cont : 94909 52819 [V- 775076]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 3024]

పరిచయ వేదిక
■ కాపు, తెలగా, తూర్పు కాపు, బలిజ, నాయుడు వధువు / వరుడుల వివాహ పరిచయ వేదిక 22/01/23 ఉ ॥ 9.00 గం॥లకు నాయుడు గ్రాండ్ హోటల్ A/C గోపాలపట్నం, వైజాగ్. ఫోన్ : 92478 80567, 83309 83711 [V- 5596]

OLD AGE HOME
■ డా॥ రాధిక గోల్డ్ ఏజ్ హోమ్స్ : వృద్ధులకు, మంచాన ఉన్నవారికి వైద్యచికిత్స, 24 గంటలు డాక్టర్స్, నర్సస్, ఆయా, వసతి మరియు భోజన సదుపాయం. గోపాలపట్నం- విశాఖ. ఫోన్ : 93921 74471 / 72 [V- 1697]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775078]

SEPTIC TANK CLEAN
■ అఖిల్ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా క్లీన్ & పైపు జామ్స్ క్లీన్ చేయబడును. ఫోన్ : 99664 88883, 86393 63139 [V-1698]

Wanted
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776022]
■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు Accountant మరియు Civil Engineers / Site Engineers కావలెను. ఫోన్ : 93812 41188 [V-780463]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

క్లుప్తంగా

గౌరీపరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లిటౌన్ : వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ, వాణిజ్య శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శుక్రవారం ఆవిష్కరించారు. విశాఖలోని మిందిలో ఉన్న ఆయన స్వగృహంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్సవానికి హాజరు కావాల్సిందిగా మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కల్కి అవతారంలో ధ్యాన వేంకటేశుడు



కశింకోట : స్థానిక శివాలయం వద్ద ఉన్న ధ్యాన వేంకటేశ్వరస్వామి కల్కి అవతారంలో భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. విష్ణుమూర్తి దశావతారాల్లో చివరిదైన కల్కి అవతారంలో స్వామిని అలంకరించి పూజలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు రేజేటి రామచరణాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి.

ముగ్గుల పోటీలు నేడు

తుమ్మపాల : జీవీఎంసీ విలీన గ్రామం కొత్తూరు నర్సింగరావుపేటలో నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు చూచుకొండ రమణ తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామన్నారు. జాతీయ యువజనోత్సవాల సందర్భంగా నిర్వహించే ఈ పోటీల్లో యువతులు, మహిళలు పాల్గొనాల్సిందిగా కోరారు.

16న మహాలక్ష్మమ్మ తీర్థం

అనకాపల్లిటౌన్ : పట్టణంలోని గవరపాలెం బుద్ద రాందాసుగారి వీధిలో ఈ నెల 16న మహాలక్ష్మమ్మ దేవతతల్లి తీర్థం ఘనంగా నిర్వహించనున్నట్టు దేవత తల్లి ట్రస్టు సభ్యులు శుక్రవారం తెలిపారు. ఆ రోజు సాయంత్రం అమ్మవారి తీర్థమహోత్సంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శుక్రవారం 7,841 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్	3,500	4,060
మొదటి రకం	2,980	3,410
రెండో రకం	2,820	2,070
మూడో రకం	2,800	2,940

అనకాపల్లి సినిమాలు

ధమాకా	- రాజా
వాల్తేరు వీరయ్య	- సత్యనారాయణ స్క్రీన్-1
వీర సింహారెడ్డి	- సత్యనారాయణస్క్రీన్-2
18 పేజెస్	- షిర్డిసాయి
వాల్తేరు వీరయ్య	- పర్తిసాయి
వీర సింహారెడ్డి	- వెంకటేశ్వర
లవ్ టుడే	- శ్రీసత్య
వాల్తేరు వీరయ్య	- రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 68 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-17 యూనిట్లు, ఏ నెగిటివ్-3 యూనిట్లు, బీ పాజిటివ్-4 యూనిట్లు, బీ నెగిటివ్-2 యూనిట్, ఓ పాజిటివ్-40 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9182834480)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం 584 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న 524 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (9441108144)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601
సాక్షి

ఇ-ఫామ్‌తో మార్కెటింగ్ ఈజీ

- దళారుల జోక్యం లేకుండా అమ్మకాలు
- దేశంలో అధిక ధరనిచ్చే వారికి విక్రయించే అవకాశం
- యాప్, పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- అనకాపల్లి ఏఎంసీలో ఆరు నెలల్లో 409 క్వింటాళ్ల విక్రయాలు

ఇ-ఫామ్ యాప్



ఇ-ఫామ్ మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

అనకాపల్లి రూరల్ : రైతులు(ఉత్పత్తిదారులు), వ్యాపారులు, వినియోగదారుల మధ్య సమన్వయంతో అన్ని వర్గాలకు మేలు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇ-ఫామ్ మార్కెటింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఇందుకు పోర్టల్, యాప్ అందుబాటులోకి తెచ్చింది. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా మార్కెటింగ్ శాఖ సదస్సులు నిర్వహిస్తోంది. కొనుగోలుదారులు, వ్యాపారులు దీనిపై సులభంగా పట్టు సాధించేలా తర్ఫీదునిస్తోంది.

దళారులతో పనిలేదు

సులభంగా తమ పంట అమ్ముకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇ-ఫామ్ మార్కెటింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఈ విధానం ద్వారా దేశవ్యాప్తంగా తమ పంటకు అధిక ధర అందించే వ్యాపారులను రైతులే ఎంచుకుని తమ పంట ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన efarmarket.ap.gov.in అనే వెబ్‌సైట్ లేదా eFarmarket యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉండే రైతు బజార్ సీఈవో పర్యవేక్షణలోని ఏపీ ఫార్మర్స్ ఇ-విక్రయ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ క్రయవిక్రయాలను పర్యవేక్షిస్తుంది. దేశ వ్యాప్తంగా 250కి పైగా వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను కొనుగోలు చేసే వ్యాపారుల వివరాలన్నీ ఈ వెబ్‌సైట్‌లో ఉంటాయి.

అంతా ఆన్‌లైన్

రైతులు తమ పంట వివరాలు, ఫొటోలు, పంట నాణ్యత ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాలి. ఈ యాప్‌లో ఉన్న కొనుగోలుదారులు సరకు వివరాలు చూసుకుని ధరను కోట్ చేస్తారు. అధిక ధర కోట్ చేసిన వ్యాపారికి రైతు తన పంటను విక్రయించుకోవచ్చు. హమాలీలు, రవాణా ఖర్చులన్నీ కొనుగోలుదారుడే భరిస్తాడు. సరకు తీసుకెళ్లే సమయంలో యాభై శాతం సొమ్ము ఏపీ ఫార్మర్స్ ఇ-విక్రయ కార్పొరేషన్ లిమిటెడ్‌కు వ్యాపారి జమ చేస్తాడు. సరకు వ్యాపారి వద్దకు చేరిన తర్వాత సరిచూసుకుని మిగతా సొమ్ము జమ చేస్తాడు. మూడు నుంచి అయిదు రోజుల్లో కార్పొరేషన్ నుంచి ఆ సొమ్ము ఆన్‌లైన్ ద్వారానే రైతు ఖాతాకు జమ అవుతుంది. యాప్ ద్వారా జరిగే ఈ ప్రక్రియను రైతుకు ఎప్పటికప్పుడు మెసేజీల రూపంలో తెలియజేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా ఏపీ ఫార్మర్స్ ఇ-విక్రయ కార్పొరేషన్‌కు ట్రేడర్ నుంచి 0.67 శాతం కమీషన్ అందుతుంది. రైతు ఏ విధమైన కమీషన్ చెల్లించనవసరంలేదు.

409 క్వింటాళ్ల కొనుగోలు

జూలై నుంచి డిసెంబరు నెలాఖరు వరకు అనకాపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ(ఏఎంసీ) పరిధిలోని రైతుల నుంచి 409 క్వింటాళ్ల పంట ఉత్పత్తుల విక్రయాలు ఇ-ఫామ్ ద్వారా జరిగాయి. వీటి మార్కెట్ విలువ రూ.17.80 లక్షలు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, బెల్లం, మినుములు, నువ్వులు, కందులు, అల్లం, ఉల్లి, పెసర పంటలను ఇ-ఫామ్ ద్వారా వ్యాపారులు కొనుగోలు చేశారు.

రైతులకు ఎంతో మేలు



పంట వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచడం వలన రైతులకు మంచిధర లభిస్తుంది. దళారీల దోపిడీకి ఆస్కారం ఉండదు. గత సీజన్లో అనకాపల్లి ఏఎంసీ ఇ-ఫామ్ మార్కెటింగ్ లావాదేవీల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొచ్చింది. రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి.

– డి శకుంతల, కార్యదర్శి, ఏఎంసీ, అనకాపల్లి

నేడు గోదా కల్యాణం



కశింకోటలో కల్యాణం జరిపించే వేణుగోపాలస్వామి, గోదాదేవి ఉత్సవ విగ్రహాలు

కశింకోట : కశింకోటలో దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం 6 గంటలకు గోదాదేవి కల్యాణోత్సవాన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేశారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా భోగి రోజు ఉత్సవ విగ్రహాలకు కల్యాణాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో విష్ణు సహస్ర నామార్చన, వేణుగోపాలస్వామి, గోదాదేవిలకు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల నడుమ కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రేజేటి శ్రీరామాచార్యులు, అర్చకులు సీతారామాచార్యులు తెలిపారు. సంక్రాంతి పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం ఆలయం వద్ద తీర్థ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా యువ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ట్రస్టు వ్యవస్థాపకుడు రేజేటి మారుతి తెలిపారు. స్థానిక వేంకటేశ్వరధ్యాన మందిరంలో కూడా గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించనున్నారు.

పల్లెకు సంక్రాంతి శోభ

తుమ్మపాల : మకర రాశి ఘడియలు ప్రారంభమవడంతో పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలయ్యింది. తెలుగు సంప్రదాయంలో సంక్రాంతి పెద్ద పండగ కావడంతో పట్టణాల్లో స్థిరపడిన వారంతా పల్లెలకు ప్రయాణమయ్యారు. పట్టణాల్లో మాత్రమే రద్దీగా ఉండే రోడ్లు శుక్రవారం మాత్రం పల్లెల్లో కూడా రద్దీగా మారాయి. పిల్లాపాపలతో కుటుంబమంతా పల్లెబాట పట్టారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండగల్ని తమ వారందరి మధ్యన సంబరంగా చేసుకునేందుకు సన్నద్ధమయ్యారు. గ్రామీణ జిల్లాగా ఏర్పడిన అనకాపల్లిలో సంక్రాంతి పండగ మరింత సందడిగా జరుగుతుంది. జిల్లా కేంద్రంగా ఉన్న పట్టణానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి పండగ బజారు చేస్తారు. దీంతో పట్టణంలో అన్ని దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి. ఇంటింటికీ హరిదాసు గీతాలు, గంగిరెద్దల నృత్యాలతో ఇప్పటికే గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి.

→ హరిదాసు



వేణుగోపాల స్వామి ఆలయానికి రంగులు

కశింకోట : స్థానిక పురాతన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయానికి యువ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంగులు వేశారు. ఈ సందర్భంగా ఆలయానికి ఉన్న రెండు ప్రధాన ద్వారాల గోపురాలను పసుపు, నీలం రంగులతో అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన ఆలయ గోపురానికి కూడా బంగారు వర్ణాలను అద్దారు. ఇంకా ఆలయం లోపలి భాగంలో రంగులు వేయాల్సి ఉంది. అలాగే రామాలయానికి కూడా రంగులు వేశారు. సుమారు రూ.2.50 లక్షల ఖర్చుతో రంగులు వేస్తున్నట్టు ట్రస్టు వ్యవస్థాపకుడు రేజేటి మారుతి తెలిపారు.



కశింకోటలోని వేణుగోపాలస్వామి ముఖద్వారం, గోపురాలకు వేసిన రంగులు

హరిదాసు అప్పారావుకు సత్కారం



అప్పారావును సత్కరిస్తున్న ఆడారి కుమారస్వామి

అనకాపల్లిటౌన్ : స్థానిక విజయరామరాజుపేట లక్ష్మీగణపతి ఆలయంలో శుక్రవారం హరిదాసు అప్పారావుని హిందూ పండగల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆడారి కుమారస్వామి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎన్‌వీ కృష్ణ, విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు కొణతాల హరనాథ బాబు, పి.సోమశేఖర్‌పట్నాయక్, బొడ్డేడ బుజ్జి పాల్గొన్నారు.

భోగి పండగకు సన్నాహాలు

కశింకోట : కశింకోటలోని పలు వీధుల్లో శనివారం భోగి పండగ సందర్భంగా భోగి మంటలు వేయడానికి సన్నాహాలు చేశారు. గవరపేట, కస్పావీధి, కనకమహాలక్ష్మి వీధి, హౌసింగ్ కాలనీ, గోవిందరావు కాలనీ, సత్తెమ్మ కాలనీ, ఇందిరా కాలనీ, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లోను, మండలంలోని గ్రామాల్లో కూడా భోగి మంటలు వేయడానికి గ్రామ పెద్దలు, యువత ఏర్పాట్లు చేశారు.

విద్యుత్ తీగల వద్ద గాలిపటాలు ఎగరేయొద్దు

కశింకోట : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు ఉన్న ప్రాంతాల్లో గాలి పటాలను ఎగుర వేయొద్దని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డీఈ ఎస్.రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గాలి పటాలు ఎగరేసేటపుడు అవి సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై పడే అవకాశం ఉందన్నారు. వాటి దారం ఒకవేళ తడిగా ఉంటే వైర్ల మీద పడినప్పుడు విద్యుత్ ప్రసరించి ప్రమాదాలు జరగొచ్చని హెచ్చరించారు. గాలి పటాలను ఖాళీ ప్రదేశాల్లో ఎగుర వేసుకోవాలని కోరారు. అలాగే పిల్లలు గాలి పటాలు ఎగుర వేసేటప్పుడు పెద్దలు వారి పక్కనే ఉండాలని సూచించారు. ఒకవేళ గాలిపటాలు విద్యుత్ వైర్లకు చుట్టుకుంటే విద్యుత్ ప్రసరిస్తున్న విషయం తెలియని పిల్లలు వాటిని తీయడానికి ప్రయత్నిస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

తుమ్మపాలలో వీధిలైట్ల పునరుద్ధరణ

అనకాపల్లి రూరల్ : మేజర్ పంచాయతీ తుమ్మపాలలో కొంతకాలంగా వెలగని వీధిలైట్ల సమస్యను శుక్రవారం సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు పరిష్కరించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద పాడైన హైమాస్ట్ లైట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండగ కావడంతో ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన వీధిలైట్ల మరమ్మతు పనులు చేపట్టినట్టు సర్పంచ్ తెలిపారు. మరమ్మతు పనుల అనంతరం లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో? లేదో? పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యులు పస్నీరు లక్ష్మి, వడ్డాది భారతి, పంచాయతీ వార్డు సభ్యులు రవ్వ భవాని, జెర్రిపోతుల శ్రీలక్ష్మి, తర సత్యారావు, చదరం చిన్న, గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్నీరు చంటి, వడ్డాది అశోక్, పంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తుమ్మపాలలో వీధిలైట్ల ఏర్పాటును పరిశీలిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

ఊరెళ్తున్నారా.. బహుపరాక్!

అనకాపల్లి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చోరీలు జరగకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సలహాలు, సూచనలిస్తూ ప్రజలకు పోలీస్ విభాగం మరింత భరోసానిస్తోంది. పొరుగూళ్లకు వెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త.. ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు ఉంచొద్దు.. పండగ సెలవులకు బయటి ఊళ్లకు వెళ్లేవారు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వండి.. మీ ఇంటిపై నిఘా పెడతామంటూ పోలీస్ శాఖ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. ప్రజలకు మరింత చేరువగా ఉండేలా పోలీసులు పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పట్టణ, గ్రామీణ పోలీస్ అధికారులు రంగంలోకి దిగారు. ప్రజలను అప్రమత్తం చేసేలా రూపొందించిన కరపత్రాలను స్థానికంగా ఉన్న వీధులతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో తమ సిబ్బందితో పంచిపెడుతున్నారు.



కరపత్రాలు పంచుతున్న పోలీసులు(ఫైల్)

పోలీసులు చెప్తున్న జాగ్రత్తలు

- ఇంటికి తాళం వేసి వెళ్లేటపుడు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచరాదు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో ఉంచాల్సి వస్తే అన్ని వస్తువులు ఒక చోటకాకుండా వేర్వేరు ప్రదేశాల్లో భద్రపరచాలి.
- విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి.
- చిన్నారులకు బంగారు ఆభరణాలు వేసి ఒంటరిగా విడిచిపెట్టరాదు.
- మీ వాహనాల డిక్కీలలో విలువైన వస్తువులు ఉంచరాదు.
- ప్రయాణాలలో విలువైన వస్తువుల బ్యాగ్ మీతోనే ఉంచుకోవాలి.
- ఇళ్లకు తాళం వేసి వెళ్లేటప్పుడు చుట్టుపక్కలవారికి సమాచామివ్వాలి.
- మహిళలు ఆభరణాలు ధరించి ఒంటరిగా వెళ్లరాదు.
- అద్దె ఇళ్ల కోసం వచ్చేవారి చిరునామాతోపాటు ఆధార్ కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలి.
- అపార్టుమెంట్లకు, కాలనీ కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చాలి.
- ఆపదలో ఉంటే 100 నంబర్ లేదా 1090కు గాని ఫోన్ చేయండి. వెంటనే పోలీసులు మీరు ఉన్న ప్రదేశానికొచ్చి సహాయపడతారు.
- రాత్రి సమయంలో ట్యాక్సీ, ఆటో తదితర పాసింజర్ వాహనాలలో ప్రయాణించేటప్పుడు వాహనం వివరాలను ఫోన్ ద్వారా మీ స్నేహితులకు తెలపండి.
- మీరు ఇళ్లు విడిచి దూర ప్రయాణాలకు, దైవదర్శనాలకు, పండగలకు ఎక్కువ రోజులు ఉండాల్సి వస్తే ఈ నంబర్ 6303088055కి మీ ఇంటి లొకేషన్ వాట్సాప్ ద్వారా షేర్ చేస్తే చాలు. పోలీసు సిబ్బంది నిఘా పెడతారు.



పోలీస్‌శాఖ ముద్రించిన కరపత్రం

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు



మాట్లాడుతున్న అప్పలనాయుడు

సబ్బవరం: రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ విరోతి అప్పలనాయుడు సూచించారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల వద్ద రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు దళారీల బెడద కూడా ఉండదని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు ఎదురైనా మండల వ్యవసాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చన్నారు. రబీ సీజన్‌లో వేసిన పంటలకు సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. ఏవో పోతల సత్యనారాయణ, మండల వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్లు బోకం కాసుబాబు, చీపురుపల్లి సూర్యనారాయణ, కడియాల వెంకటరమణ, సూరిశెట్టి రాము, ఏఈవో బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్‌నాథ్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు



మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు బెల్లం దిమ్మ అందిస్తున్న పలకా యశోద, రవి దంపతులు

అనకాపల్లిటౌన్: రాష్ట్ర ఐటీ, వాణిజ్యశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలకా యశోద, రవి దంపతులు, డైరెక్టర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అమర్‌నాథ్‌కు బెల్లం దిమ్మను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కరక సోమునాయుడు, డైరెక్టర్లు నీటిపల్లి లక్ష్మి, మత్రిపల్లి శోభ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

అనకాపల్లిటౌన్ : మండలంలోని పాపయ్యసంతపాలెం గ్రామంలో జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను రూరల్ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ నరసింగరావు ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై దాడి చేసి, వారి నుంచి పేక దస్తాతోపాటు రూ.900 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఫార్మాసిటీలో సంక్రాంతి సంబరాలు



రాంకీ కమర్షియల్ హబ్‌లో సంక్రాంతి సంబరాలను తిలకిస్తున్న ఎండీ లాల్‌కృష్ణ

పరవాడ: జేఎన్ ఫార్మాసిటీలో రాంకీ ఆధ్వర్యంలో స్థానిక కమర్షియల్ హబ్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఫార్మా ఉద్యోగులకు ముగ్గులు, పతంగుల ఎగరవేత, నృత్య ప్రదర్శన, పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. రాంకీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.పి.లాల్ కృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సంస్కృతిని భావి తరాలకు తెలియజేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను వివరించి ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో రాంకీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో కోలాటం ఆడుతున్న చిన్నారులు

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

సబ్బవరం: పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని అనకాపల్లి డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్ అన్నారు. మండలంలోని గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులు పరిశీలించారు. అనంతరం నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో శానిటేషన్, క్లీనింగ్ ప్రక్రియపై ఆరా తీశారు. లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, లేబరేటరీ, వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం బోదువలస గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలోని గురుకుల పాఠశాలను సందర్శించి యుక్త వయస్సు బాలికలకు రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రైడే-ఫ్రైడేలో భాగంగా గ్రామంలోని వీధుల్లో తిరిగి లార్వా ఎలిమినేషన్‌ను పరిశీలించారు. సాగ్ గోల్స్, ఎనీమియా మానిటరింగ్ టూల్ గురించి అంగన్‌వాడీ, ఏఎన్ఎంలకు పలు సూచనలు చేశారు.



బోదువలసలో వీధిని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు



ఫ్యాషన్ టెక్నాలజీ భవనాన్ని పరిశీలిస్తున్న చేయూత డీపీఎం వరప్రసాద్

కోటవురట్ల: మహిళలకు ఉపాధి కల్పించేందుకు జిల్లాలో మూడు మండలాల్లో మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తున్నట్టు చేయూత డీపీఎం వరప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఫ్యాషన్ టెక్నాలజీ భవనాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. మహిళా మార్ట్‌కు అనుకూలంగా ఉందా.. లేదా? అన్న అంశంపై పరిశీలన చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించడం ద్వారా పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే మాడుగులలో మహిళా మార్ట్‌ను ప్రారంభించామని, కోటవురట్ల, సబ్బవరంలో కూడా 40 రోజుల్లో మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ, వెలుగు డీపీఎం ఫైనాన్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com